'సబల'కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-కొత్తవలస

సబల సంఘానికి జాతీయ అవార్డు లభించింది. ఈ నెల 19, 20 తేదీల్లో ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో సబల సంఘం కార్యదర్శి కె.సరస్వతి అవార్డు అందుకున్నారు. పూర్తిస్థాయిలో మహిళా రైతుల భాగస్వామ్యంతో మహిళల కోసం పనిచేసే ఎఫ్‌పిఒలకు ఏటా ఈ అవార్డును అందిస్తుంటారు. మహిళా రైతుల పట్టుదల, అలుపెరగని శ్రమకు అవార్డు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని సరస్వతి పేర్కొన్నారు.

జాతీయ అవార్డు స్వీకరిస్తున్న సరస్వతి

సంబరానికి వేళాయె

శంబర జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు ● ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికారులు

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, గిరిజనుల ఆరాధ్య దైవం శంబర పోలమాంబ అమ్మవారి జాతర ముందే వచ్చిందన్న రీతిగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత రెండేళ్లు కరోనా మహమ్మారి భయంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ ఏడాది భక్తులకు అన్ని విధాలా అనుకూలంగా ఉండడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది. అందుకు తగ్గట్టుగానే దేవాదాయ శాఖ ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తరువాత మొట్టమొదటి గిరిజన జాతర కావడంతో జిల్లా ఉన్నతాధికారులంతా జాతర విజయవంతమయ్యేలా ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు.

ఆలయం వద్ద క్యూలైన్లు

700 మందితో బందోబస్తు

జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ 700 మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. అలాగే క్యూలైన్లు, గ్రామంలో రద్దీ ప్రాంతాలు కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే సిరిమాను తిరిగే ప్రాంతమంతా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

ప్రజాశక్తి - మక్కువ

ఈనెల 23, 24, 25 తేదీల్లో పోలమాంబ అమ్మవారి జాతర జరగనుంది. దేవాదాయ శాఖ ఇఒ రాధాకృష్ణ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పి.దాలి నాయుడు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న తరుణంలో పటిష్టంగా క్యూలైన్ల ఏర్పాటు చేశారు. 10, 50 రూపాయల క్యూలైన్లతో పాటు ఉచిత దర్శనం కూడా ఏర్పాటు చేశారు.

శంబర పోలమాంబ విగ్రహం

నిరంతర వైద్య సేవలు

జాతర జరగనున్న మూడు రోజులు పాటు నిరంతర వైద్య సేవలు అందించేందుకు వైద్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఐదు చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎంహెచ్ఒ జగన్నాధరావు తెలిపారు. పిహెచ్‌సిల నుంచి 9మంది వైద్యులు, సిబ్బంది, రెండు 108 వాహనాలను, ఐదు ఫీడర్ అంబులెన్సులు, ఒక 104 వాహనం అందుబాటులో ఉంటాయని తెలిపారు.

గర్భిణులు, వృద్ధులకు ప్రత్యేక దర్శనాలు

చదురుగుడి, వనంగుడి ఆలయాల వద్ద గర్భిణులు, వృద్ధులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు టెంట్లు ఏర్పాటు చేశారు. భక్తులకు సేవలందించేందుకు వివిధ ఆలయాల నుంచి డిప్యుటేషన్‌పై 95 మందిని దేవాదాయశాఖ అధికారులు నియమించారు.

నిరంతర విద్యుత్తు సరఫరా

జాతర సందర్భంగా విద్యుత్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. విద్యుత్ శాఖ జెఇ దగ్గరుండి పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే శంబరలో సిరిమాను తిరిగేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా ఎత్తైన స్తంభాలను ఏర్పాటు చేశారు

ఈ ఏడాది కొత్త నిర్ణయాలు

శంబరలో పెద్ద పోలమాంబ జాతర అనంతరం ఏర్పడిన స్వల్ప అల్లర్లను దృష్టిలో పెట్టుకుని పార్వతీపురం డిఎస్పీ సుభాష్ ఆధ్వర్యంలోని పోలీస్ శాఖ కఠినంగా నిర్ణయాలు చేపట్టింది. గ్రామంలోని కొందరి ఫిర్యాదుతో వైసిపిలోని రెండు వర్గాలపైనా, టిడిపికి చెందిన 50 మందిని బైండోవర్ నమోదు చేశారు. సినిమాను తిప్పేందుకు వచ్చే వ్యక్తులు ఇటువంటి కేసుల్లో ఉండకూడదని, అలాగే మద్యం సేవించకూడదన్న నిబంధన ఇప్పటికే జారీ చేశారు. ఇటీవల జరిగిన సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జాతర సందర్భంగా చేపడతామని డిఎస్‌పి తెలిపారు. ఇదిలా ఉండగా సినిమాను తిప్పేందుకు ఈ ఏడాది వేలంపాట నిర్వహించారు. ఈ పాటలో అర్హత పొందిన వ్యక్తికే సినిమాను తిప్పే మొత్తం బాధ్యతను అప్పగించారు. బైండోవర్ కేసులు పెట్టడం, సినిమాను తిప్పేందుకు వేలంపాట నిర్వహించడంపై పలువురు ఆక్షేపిస్తున్నారు. మరి కొంతమంది బైండోవర్ కేసులు వల్ల జాతర సాఫీగా జరిగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడుతున్నారు.

అందరి సహకారంతో ముందుకు..

- ఇఒ రాధాకృష్ణ

శంబర పోలమాంబ అమ్మవారి జాతర సక్రమంగా నిర్వహించడంలో అందరి సహాయ సహకారాలు తీసుకుంటున్నాం. ఉన్నతాధికారులతో పాటు ట్రస్ట్ బోర్డు గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో భక్తులకు ఆటంకం లేకుండా అన్ని సౌకర్యాలు చేపడుతున్నాం. గతంలో పలు జాతరలు చేసే అనుభవం ఉన్న దేవాదాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలతో నిర్వహణ చేస్తున్నాం.

కొత్తగా నిర్మించిన రహదారి

రహదారి పాట్లు తప్పినట్టే

శంబరలో పోలమాంబను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు గతంలో కంటే ఈసారి రహదారితో ఇబ్బందులు తొలగినట్లే. శంబర- మామిడిపల్లి, మక్కువ వయా కవిరిపల్లి మీదుగా శంబర వెళ్లే రహదారులను కొత్తగా నిర్మించారు. సిరిమాను తిరిగేందుకు శంబరలో ఆర్ అండ్‌బి అధికారులు కొంతమేరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. గోముఖీ నదిపై పైపులైన్ కాజ్‌వే నిర్మించి చెముడు మీదుగా వచ్చే ఇబ్బందులను తొలగించారు. గోముకి వంతెనకు ఇరువైపున రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.

పొరపాట్లు జరగనీయం

- ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాలినాయుడు

జాతర సందర్భంగా ఏ చిన్న పొరపాటు కూడా జరగకుండా ట్రస్ట్ బోర్డుగా బాధ్యతలు నిర్వహిస్తాం. ఉన్నతాధికారులందరికీ బోర్డు సభ్యుల సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తాం. గతంలో జరిగిన పొరపాట్లు జరగకూడదనే సిరిమాను తిప్పేందుకు వేలం నిర్వహించాం. బైండోవర్ చేయడం వల్ల జాతర సందర్భంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎటువంటి అల్లర్లకు తావు ఉండదు.

శాశ్వత ఏర్పాట్లు చేయాలి

- టి.పోలి నాయుడు, ఎంపిటిసి

జాతర సందర్భంగా చేస్తున్న కొన్ని ఏర్పాట్లు తాత్కాలికం కావడం వల్ల దేవాదాయశాఖకు వచ్చే ఆదాయం మిగులు లేకుండా పోతుంది. వేలాది రూపాయలు పెట్టి క్యూ లైన్లను దశలవారీగా శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. ఎన్నికల మాదిరిగానే జాతరలో బైండోవర్ కేసులు పెట్టడం అన్యాయం. గతంలో ఏ విధమైన అల్లర్లూ లేకపోయినా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం దారుణం. సిరిమాను తిప్పేందుకు వేలం వేసే నిర్ణయం హేయమైనది. ఇది అమ్మవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉంది.

కొంప ముంచిన 'గొంప'

లలితకుమారికి షాక్ ● ఎస్.కోట టిడిపి అభ్యర్థిగా కృష్ణకే అవకాశాలు

ప్రజాశక్తి - జామి, వేపాడ

'అంతా అనుకున్నట్లే అయ్యింది... కోళ్ల కుటుంబానికి ఎదురుదెబ్బ తగులుతున్నట్టు జరుగుతున్న ప్రచారానికి బలం చేకూరుతోంది. ఎస్.కోట నియోజకవర్గంలో టిడిపిలో ఎదురు లేని నాయకులుగా చక్రం తిప్పే కోళ్ల కుటుంబానికి కోలుకోలేని షాక్ తగలే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందరూ ఊహించినట్లే ఎన్ఆర్ఐ గొంప కృష్ణ టిడిపి ప్రవేశంతో కోళ్ల కుటుంబానికి ఎదురు దెబ్బ తగిలినట్లయ్యింది. తాజాగా శనివారం విశాఖలోని రామనగర్ టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకులు బుద్ధా వెంక్కన్న, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భరత్, నాయకులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ సమక్షంలో ఎస్.కోట నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులతో పాటు మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, ఆమె భర్త రాంప్రసాద్ కూడా పాల్గొన్నారు. వీరందరి అభిప్రాయాలను నాయకులు సేకరించినట్లు తెలిసింది. అనంతరం టిడిపి అభ్యర్థిగా గొంప కృష్ణ పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. దీంతో లలిత కుమారి కన్నీరుపెట్టుకొని వెనుదిరిగారని పలువురు నాయకులు తెలిపారు. అయితే కోళ్ల లలితకుమారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని నాయకులు చెప్పడంతో ఆమె ఎమ్మెల్సీ పదవితో సరిపెట్టు కుంటారా...? లేక ఏం చేస్తారన్నదానిపై తెలుగు తమ్ముళ్లలో ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ హఠాత్ పరిణామం వెనుక అనేక కారణాలు ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందే ఇటువంటి ప్రకటన చేయడం, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చకు తెర లేపినట్లు అయ్యింది.

గొంప కృష్ణ

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-బొబ్బిలి

ప్రయివేటు స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటన మండలంలోని అప్పయ్యపేట సమీపంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...

పట్టణంలోని సురేష్ స్కూల్ బస్సు బొబ్బిలి నుంచి బాడంగి మండలానికి విద్యార్థులను తీసుకెళ్తోంది. స్కూల్ బస్సు డ్రైవర్ మితిమీరిన వేగంతో నడుపుతూ, అప్పయ్యపేట దాటాక ఉన్న మలుపు వద్ద ఆర్‌టిసి బస్సును ఓవర్‌టేక్ చేయబోయాడు. డ్రైవర్ బస్సును నియంత్రించ లేకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న సాగునీటి కాలువలోకి స్కూల్ బస్సు దూసుకెళ్లింది. పొలం పనుల్లో ఉన్న రైతులు.. విద్యార్థుల కేకలు విని అక్కడికి చేరుకున్నారు. కిటికీల నుంచి విద్యార్థులను బయటకు దించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులను వేరే బస్సులో గమ్యస్థానాలకు చేర్చారు. అనుభవం లేని డ్రైవర్ వల్ల ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెపుతున్నారు.

పంట కాలువలోకి దూసుకెళ్లిన ప్రయివేటు స్కూల్ బస్సు

రాజన్నదొరకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

టిడిపి మాయమాటలు నమ్మొద్దు

'గడపగడపకు..'లో డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి- మెంటాడ

గ్రామాల్లో టిడిపి నాయకులు చెబుతున్న మాయమాటలు నమ్మొద్దని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర కోరారు. మండలంలోని మీసాలపేట గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న రాబంద గ్రామంలో శనివారం డిప్యూటీ సిఎం రాజన్నదొర గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. ఏ పథకాలైనా అందకుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు, లెంక రత్నాకర్ నాయుడు, సర్పంచ్ కూనిశెట్టి తవుడు, ఉప సర్పంచ్ సారిక పైడిరాజు, నాయకులు సారిక రాంబాబు, కె.కళావతి, సర్పంచులు మహంతి రామునాయుడు, కూనిబిల్లి వెంకటరమణ, రాయిపల్లి రామారావు, జయతి మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గేదెల సత్యంనాయుడు, బాయి అప్పారావు, చప్ప సన్యాసులు, ఎంపిడిఒ పాండ్రంకి త్రివిక్రమరావు, తహశీల్దార్ ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన ధాన్యం కొనుగోలుకు యాప్

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలి ● ఎంఎబి సమావేశంలో జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలో రైతుల వద్ద మిగిలిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అందుకోసం ప్రభుత్వం ఒక యాప్ ను రూపొందించిందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి కొత్త నిబంధనలు రూపొందించామని తెలిపారు. మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు అమ్మవద్దని, రెండురోజుల్లో ధాన్యపు రాశులను ఫోటో తీసి యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. సుమారు లక్ష టన్నుల ధాన్యం ఇంకా రైతుల వద్ద ఉన్నట్లు ఈ క్రాప్ డేటా ద్వారా అంచనా వేశామన్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. త్వరలో కొనుగోలు జరుగుతుందన్నారు.

శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ లో జిల్లాలో ఇప్పటికే లక్ష్యాలను మించి కొనుగోలు చేశామన్నారు. రవాణా, హమాలీ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించి రైతుల ఖతల్లోనే జమ చేశామన్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు జరగనున్న చిరుధాన్యాల వర్క్ షాప్‌కు ప్రతి మండలం నుండి కనీసం 20 మంది చిరుధాన్యాలు పండించే రైతులను తీసుకురావాలని, వారికీ ఉత్తమ పద్ధతులపై అవగాహన కలిగించాలని తెలిపారు.

కలెక్టర్ సూర్య కుమారి మాట్లాడుతూ సీడ్ విలేజ్ ల ద్వారా స్థానికంగా విత్తనాలను అభివృద్ధి చేయాలని, దీనివల్ల రైతులకు రవాణా ఛార్జీలు తగ్గడమే కాకుండా స్థానిక వాతావరణ పరిస్థితికి తగ్గట్టుగా పంట దిగుబడి ఉంటుందని తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికి ఈ విత్తనాలను అందించాలని జెడి త్రినాధ స్వామికి సూచించారు. ఎరువులు అమ్మకంలో నగదు తీసుకోకుండా డిజిటల్ , ఆన్లైన్ ద్వారా నగదు చెల్లించేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. పిఎం కిసాన్ ఇకెవైసి ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని, లేని యెడల వారికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం నిలిచిపోతుందని అన్నారు.

సమావేశంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రధాని మాట్లాడిన షార్ట్ ఫిలిమ్‌ను ప్రదర్శించారు. అనంతరం క్యాలెండరు, పోస్టర్, డైరీ లను ఆవిష్కరించారు. సమావేశంలో ఎంఎబి చైర్మన్ వెంకటేశ్వర రావు, ఎంఎల్‌సి ఇందుకూరి రఘు రాజు, ఐసిసిబి చైర్మన్ చిన్న రామినాయుడు, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు , రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

బాల్య వివాహాలను ఆపాల్సిందే

విజయనగరం : మండల స్థాయిలో జరిగిన సఖీ సమావేశంలో పరిష్కరించలేని అంశాలను జిల్లా స్థాయి సమావేశంలో చర్చించాలని, కన్వర్జెన్స్ సమావేశంలో చర్చించి పరిష్కారాన్ని చూడవచ్చని కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి సఖి సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మండలాల వారీగా జరుగుతున్న సమావేశాలపై సమీక్షించారు. ఎలాంటి సమస్యలు వస్తున్నాయి, ఎలా పరిష్కారం జరుగుతున్నాయి అనే అంశాల పై ఆరా తీసారు. ఈవ్ టీజింగ్ , బాల్య వివాహాలు తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందని, సర్పంచ్ లు ఇందులో భాగస్వామ్యం అయితేనే సాధ్యమవుతుందని అన్నారు. సఖీ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేటు పాఠశాలలతో పాటు హాస్టల్స్ కూడా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో కొన్ని చోట్ల యువత డ్రగ్స్, మద్యం సేవించి ఆకతాయిలుగా తిరుగుతున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా తప్పక ఆపాల్సిందేనని అన్నారు. గృహాలలో ఉన్నత చదువు చదివి ఖాళీ గా ఉన్న మహిళలను గుర్తించి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, డిఎంహెచ్ఒ డాక్టర్ రమణ కుమారి, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు కళ్యాణ చక్రవర్తి, సుధాకర రావు, డిపిఒ నిర్మలాదేవి, సిపిఒ బాలాజీ పాల్గొన్నారు.

నైపుణ్య విద్యా విధానంతోనే సమాజ మార్పు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నైపుణ్యాలు కలిగిన విద్యా విధానంతోనే సమాజ మార్పు సాధ్యమని అఖిల భారతీయ రాష్ట్రీయ శిక్షక్ మండలి జాయింట్ డైరెక్టర్ గుంత లక్ష్మణ్ పేర్కొన్నారు. భారతదేశంలో విద్యా సంస్కరణలు - ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరిచేందుకు సామాజిక అంశాలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ తేజస్వి కట్టమణి మాట్లాడారు. అనంతరం క్యాంపస్‌లో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని 'కర్తవ్య బోధ దివస్'ని నిర్వహించారు.

వైభవంగా వేమాలమ్మ తీర్థం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలో ఆతవలో గ్రామదేవత వేమాలమ్మ తీర్థం శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ముగిసిన చుక్కమాంబ జాతర

మండలంలోని అరిగిపాలెంలో చుక్కమాంబ జాతర శనివారం ముగిసింది. జాతరలో భాగంగా రెండు రోజులపాటు జానపద కళలను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కోలాట బృంద ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం వాలీబాల్ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందించారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి- మెంటాడ

మండలంలో పెదమేడపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో పోటీల్లో రజత, కాంస్య పతకాలు సాధించడంతో ప్రిన్సిపల్ జి.సుమంత్ వారిని అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి యశోద రజతం, ద్వితీయ సంవత్సర విద్యార్థి కె.శ్రావణి కాంస్యం సాధించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి-విజయనగరం

ఇటీవల జరిగిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (కాట్) పరీక్షలో నగరంలోని రింగురోడ్డులోగల శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు సత్తా చాటారు. పోటీ పరీక్షల్లో ముందంజలో ఉన్న ఈ పాఠశాల విద్యార్థులు మరో విజయాన్ని నమోదు చేసుకున్నారు. కాట్‌లో మొత్తంగా 162 మంది విద్యార్థులు నగదు బహుమతులను, మెడల్స్‌ను సాధించినట్లు పాఠశాల పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు తెలిపారు. మొత్తంగా 162 మంది విద్యార్థులు ఈ పరీక్షకుఅర్హులు కాగా మ్యాథ్స్ అసెస్‌మెంట్ టెస్టులో 76 మంది, పాట్ (ఫిజిక్స్)లో 32 మంది, కెమిస్ట్రీ విభాగంలో 54 మంది మొత్తంగా రూ.28వేల నగదు బహుమతిని సాధించాఇరని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థులను వారితో పాటు వైస్ ప్రిన్సిపాల్ జగదీష్, డీన్లు సాయి కిశోర్, సత్యనారాయణ, అప్పలనాయుడు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పర్యవేక్షకులుశ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు

బరువెక్కిన గుండెలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

పెద్ద పండగెళ్లిపోయింది. దాంతోపాటే పిండివంటలు.. నాటుకోళ్ల ఆరగింపు, బావమరుదల ఎకసెక్కాలు, ఎటకారాలు, తల్లీపిల్లల ఆప్యాయత, అల్లుళ్ల మర్యాదలు.. మమకారపు మాధుర్యాలు, స్నేహితుల మధ్య అనురాగపు పలకరింపులు గడిచిపోయాయి. పుట్టిపెరిగిన ఊళ్లను, కనిపెంచిన తల్లిదండ్రులను, చిన్ననాటి తీపి గుర్తులను వదిలి పొట్టకూటి కోసం పిల్లాపాపలతో మూటముడి కట్టుకుని, ముసలి తల్లిదండ్రులను వదిలిపెట్టి వలసపోతుంటే గుండెలు బరువెక్కుతున్నాయి. ఇదీ ఇటు వలస కార్మికులు, అటు వారి తల్లిదండ్రుల ఆవేదన. పేగు బంధాలు, రక్త సంబంధీకులు, ప్రాణ స్నేహితుల కంటతడి వేదన వర్ణణాతీతం. ఈ గుండె కోతకు, కంటతడికి ముమ్మాటికీ పాలకుల నిర్లక్ష్యం, ప్రభుత్వం వివక్షే కారణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న నేటి తరుణంలో ఉద్యోగ, ఉపాధి కూడా సుదూర ప్రాంతాలు వెళ్లడం పెద్ద విషయమేమీ కాకపోవచ్చు. కానీ, అక్కడికి వెళ్లినా అత్తెసరుగానే బతికితే, అంతదూరం ఎందుకు వెళ్లాలన్నది ప్రశ్న. ఔను... మన ప్రాంతం నుంచి వలస వెళ్లే కార్మికులకు ఎనేక రంగాల్లో ఎంతో నైపుణ్యం ఉంది. కానీ, అత్తెసరు వేతనాలకు కండలు పిండి చేసుకోవాల్సి వస్తోంది. కనిపెంచిన తల్లిదండ్రులను చూసేందుకు ఏటా ఒకటో రెండో సార్లు వచ్చి, వెంటనే వెళ్లిపోవాలంటే ఎవరికి మాత్రం బాధగా ఉండదు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అచ్చంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ రెండు జిల్లాల్లో సారవంతమైన భూములు, అపారమైన ఖనిజ సంపద, విస్తారమైన అటవీ ప్రాంతం, అబ్బురపర్చే సముద్రతీరం ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ రెండు జిల్లాలో అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. ప్రత్యక్షంగా పరోక్షంగా 80శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడినప్పటికీ పంటల సాగు, ఉత్పత్తిలో అదమ స్థానంలో నిలిచింది. ఇక పారిశ్రామిక రంగంలో అట్టడుగు స్థానం. సేవారంగమూ అంతంతమాత్రమే. దీనికితోడు జిల్లాలో పూర్వం నుంచీ ఉన్న జ్యూట్, ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ప్రభుత్వ విధానాల వల్ల మూతపడ్డాయి. మాంగనీస్, అటవీ, మత్స్య సంపద ఎంతో ఖ్యాతి గడించినప్పటికీ వాటిని స్థానికంగా ఉపయోగించి ఉపాధి అవకాశాలు మెగురుపర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఇక వ్యవసాయ రంగాభివృద్ధికి తలపెట్టిన తోటపల్లి, రామతీర్థసాగర్, జంఝావతి వంటి ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు తగిన నిధులు కేటాయించక పోవడంతో సాగునీరందించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. దీంతో, ఏటా సాగుభూమి తగ్గిపోతోంది. భవన నిర్మాణం, వ్యవసాయం, హోటల్, ఆటో మొబైల్ రంగం తదితర అనేక చిన్న చిన్న పనులు చేసుకోవడానికి చెన్నై, బెంగుళూరు, తిరుపతి, విజయవాడ, విశాఖ, కోక్‌కత్తా, కటక్ వంటి సూదూర ప్రాంతాలకు మన జిల్లాల నుంచి వేలాది మంది వలస పోవాల్సి వస్తోంది. భార్యా పిల్లల్ని ఊళ్లలోనే విడిచిపెట్టి కొందరు, వృద్ధాప్యంలోవున్న తల్లిదండ్రుల్ని వదిలి వెళున్నవారు మరికొంతమంది. బస్సులు, రైళ్లు ఖాళీలు లేకపోయినా, రిజర్వేషన్లు అవ్వకపోయినా గంపెడు ఆనందంతో సంక్రాంతి పండక్కి వచ్చిన వలస కార్మికులంతా పండగ ముగిసిన రెండు రోజులకే పుట్టెడు దుఖంతో వెనుదిరిగారు. అలాగని ఊళ్లోనే ఉండిపోదామంటే స్థానికంగా ఉపాధి దొరకని పరిస్థితి ఉందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగితే తప్ప వలసల నివారణ సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఎప్పటికైనా వలసలను నివారించి ఉపాధి కల్పించే పాలకులు వస్తారా? అన్న ఆశతో వలస కార్మికులు ఎదురు చూస్తున్నారు.



సైనిక పాఠశాలలో సిల్వర్ జూబ్లీ రీ యూనియన్

ప్రజాశక్తి-విజయనగరం రూరల్

కోరుకొండ సైనిక స్కూలులో 1996 నుండి 2003 వరకు చదివిన మాజీ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ రీయూనియన్ (పూర్వ విద్యార్థుల కలయిక) కార్యక్రమం శనివారం జరిగింది. 1996 బ్యాచ్ 2001 సంవత్సరంలో సౌత్ జోన్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడం ద్వారా పాఠశాలను గర్వించేలా చేసింది. బ్యాచ్ అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఎన్‌సిసిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో ఇద్దరు క్యాడెట్లు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించగా, ప్రతిష్టాత్మక థాల్ సైనిక్ క్యాంప్‌లో ఇద్దరు క్యాడెట్లు పాల్గొన్నారు, మొత్తం 11 మంది విద్యార్థులు రక్షణ దళాలలో చేరారు. ఈ బ్యాచ్ 110 కోర్సు ఎన్‌డిఎలో రాష్ట్రపతి రజత పతకాన్ని కలిగి ఉన్న ఏకైక గౌరవాన్ని పాఠశాల దక్కించుకుంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విజయగాథలతో క్యాడెట్లను చైతన్యపరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేశారు. అప్పటి పాత ఉపాధ్యాయులను రీయూనియన్ బ్యాచ్ ఘనంగా సత్కరించింది. పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో సిబ్బంది, కుటుంబ సభ్యులు, క్యాడెట్‌లు పాల్గొన్నారు.



పెరుగుతున్న మాదకద్రవ్యాల వాడకం

భోగాపురం : మాదక ద్రవ్యాల వాడకం పెరుగుతుందని, యువత మాదక ద్రవ్యాల వినియోగం వైపు మొగ్గు చూపుతున్నారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అడిషనల్ ఎస్‌పి అస్మా ఫారెన్ అన్నారు. శనివారం మండలంలోని ముంజేరు సమీపంలో ఉన్న మిరాకిల్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ డ్రగ్ స్మగ్లర్లు కళాశాలలకే అసందర్భాన్నిస్తాం ముందు కాలంలో దుష్పరిణామాలు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సిఐ అప్పారావు, రామకృష్ణ, సిఐ విజయనాథ్, కళాశాల ప్రిన్సిపాల్, డీన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

కళాశాల విద్యార్థులతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. రక్తదానం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రక్త దానం చేసిన ప్యాకెట్లను అందజేశారు. ఎన్‌జిఒ నాయకులు నజీరు, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ త్రినాథరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

గుర్ల : మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు శనివారం పరిశీలించారు. చిన్నారులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించి ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని పిల్లలకి అందించాలని అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు. మండల కేంద్రంలో ఉన్న మూడు అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యానికి, మరమ్మతులకు రూ.2.50 లక్షల మండల పరిషత్ నిధుల నుండి మంజూరైనట్లు ఎంపిపి ప్రమీల తెలిపారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, గ్రామ వైసిపి నాయకులు ప్రసాద్, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్‌అదాలత్

కొత్తవలస : ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్య కిరణ్‌శ్రీ కోరారు. శనివారం స్థానిక కోర్టు హాల్లో లోక్ అదాలత్‌పై న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చెప్పారు. కొత్తవలస కోర్టు పరిధిలో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులు అత్యధికంగా రాజీ చేయడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో న్యాయవాది డి.శ్రీనివాస్, డి.కృష్ణ, ఎక్సైజ్ సిఐ రాజేశ్వరి, కొత్తవలస ఎస్‌ఐ దేవి, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

నెల్లిమర్ల : మండలంలోని చంద్రంపేట, జరజాపుపేట గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ డాక్టర్ పి.సురేష్ బాబు పరామర్శించారు. జరజాపుపేటకు చెందిన బెల్లాన సత్యవతి ఉపాధ్యాయులు, చిత్రకారులు కడలి ప్రకాశరావు సతీమణి జీవిత మృతి చెందిన నేపథ్యంలో అతని కుటుంబాన్ని, చంద్రం పేట మాజీ సర్పంచ్ కర్రోతు వెంకట రమణ తండ్రి మృతి చెందిన సందర్భంగా అతని కుటుంబాన్ని శనిరవారం ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు పరామర్శించారు. ఆయన వెంట జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పారసాం ఎంపిటిసి సంగం రెడ్డి జగన్నాధం, నగర పంచాయతి నాయకులు మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్మ నారాయణ మూర్తి తదితరులున్నారు

కమిషనర్‌కు అభినందనల వెల్లువ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జాతీయస్థాయిలో విజయనగరం కార్పొరేషన్‌కు స్కోచ్ అవార్డులో రజత పతకం రావడం పట్ల కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కమిషనర్‌ను నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు పట్నాల వెంకటేశ్వరరావు, కార్యదర్శి అప్పలరాజు, సిబ్బంది కమిషనర్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు మాట్లాడుతూ జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డుల ఎంపికలో రజత పతకాన్ని సాధించడం వెనక సిబ్బంది కృషి మరువలేనిదన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ప్రశంసించారు. అందరి సహకారంతో మరిన్ని అవార్డులు పొందగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇంధన శక్తి పరిరక్షణపై అవగాహన ర్యాలీ

వేపాడ : మండలంలోని బక్కునాయుడుపేట వద్దనున్న ఎపి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ఆ గ్రామంలో ఇంధన శక్తి పరిరక్షణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. దేశంలో ఆర్థిక ప్రగతికి ఇంధన శక్తి ప్రధానమైనదని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంధన శక్తిని ఆదా చేయాలని సూచించారు. అనంతరం ఇంధన శక్తిపై క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపల్ ఈశ్వరరావు బహుమతులు అందించారు.

ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిపి సత్యవంతుడు

హౌసింగ్ డేలో సమస్యల వెల్లువ

వేపాడ : మండలంలోని ఆతవ, ఆకులసీతంపేట గ్రామాల్లో శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇళ్ల లబ్ధిదారులు పలు సమస్యలను అధికారుల వద్ద ఏకరువు పెట్టారు. సిమెంటు, ఇసుక ఇవ్వలేదని, బిల్లులు పడలేదని విన్నవించారు. స్పందించిన ఎంపిపి సత్యవంతుడు అధికారులతో సంప్రదించి, లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని హామీనిచ్చారు. అనంతరం జగనన్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. సాధ్యమైనంత వరకు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని ఎంపిపి లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎ.ఈశ్వరరావు, ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్, తహశీల్దార్ కృష్ణంరాజు, ఇఒపిఆర్‌డి సిహెచ్ సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ దేవి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఇఒ

వేపాడ : మండలంలోని ముకుందపురం, బొద్దాంలో ప్రాథమిక పాఠశాలలను శనివారం మండల విద్యాశాఖ అధికారి జి.శ్రీదేవి పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠ్య పుస్తకాలను చదివించి వారి ద్వారా సమాధానాలు రాబట్టారు. పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని ఎంఇఒ ఉపాధ్యాయులకు సూచించారు.

ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిషేధం జరగాలి

నెల్లిమర్ల : నగర పంచాయతిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిషేదానికి అందరూ కృషి చేయాలని కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. శనివారం నగర పంచాయతి కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఆర్పీలు, సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయి నిషేదం అమలు జరగాలన్నారు. పూర్తి స్థాయి నివారణకు ప్రత్యేక మైన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర పంచాయతిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ఫ్లెక్సీలు అమ్మకాలు, కనుగోలు చేయరాదన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ టి.వి.ఎస్.విశ్వేశ్వర రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి. శ్రీనివాసరావు, సిఎంఎం డి. గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి అలుగోలులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

నెల్లిమర్ల : అలుగోలు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఈ నెల 23 నుంచి 25 వరకు జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎల్‌వి రమణ, ఎంఇఒ అంబళ్ల కృష్ణారావు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 13 బాలురు, 13 బాలికల జట్లు పాల్గొంటాయని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

ప్రాణనష్ట నివారణే లక్ష్యం

రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఆర్‌టిఒ సుందర్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆర్‌టిఒ సుందర్

ప్రజాశక్తి-విజయనగరం

రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణనష్టం జరగకుండా నివారించడమే రోడ్డు భద్రత వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని జిల్లా రవాణా శాఖ అధికారి వడ్డి సుందర్ అన్నారు. స్వచ్ఛత పక్వాడ కింద నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక లంకాపేటలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులను విస్తరించడం, రోడ్లకు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణం వంటి ఎన్నో చర్యలు చేపడుతోందన్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో లారీల కారణంగా జరుగుతున్నవి తక్కువ శాతం మాత్రమేనని చెప్పారు. అయినా లారీ డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. లారీ డ్రైవర్లలో కేవలం 5 శాతం మంది మాత్రమే క్రమశిక్షణ పాటించక వాహన ప్రమాదాలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. లారీ డ్రైవర్లు వ్యక్తిగత క్రమశిక్షణ పాటించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండటం, వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత కలిగి ఉండటం ద్వారా ప్రమాదాలు నివారించడం, తగ్గించడం సాధ్యమవుతుందన్నారు.

లారీ డ్రైవర్లు సుదూర ప్రాంతాలకు వాహనాలు నడుపుతున్న కారణంగా తగినంత విశ్రాంతి లేక ప్రమాదాలకు గురువుతున్నారని ట్రాఫిక్ డిఎస్‌పి ఎల్.మోహనరావు తెలిపారు. దూర ప్రాంతాలకు వాహనాలు రోజుల తరబడి నడిపేటప్పుడు డ్రైవర్లు తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరమని చెప్పారు. విశ్రాంతి లేకుండా వాహనాలు నడిపినప్పుడే ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ సంస్థ ప్రతినిధి మజ్జి అప్పారావు, రవాణా శాఖ అధికారులు దుర్గాప్రసాద్, లారీ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన ఉండాలి : ఎస్ఐ

నెల్లిమర్ల : రహదారి భద్రతపై అవగాహన ఉండాలని ఎస్ఐ పి. నారాయణ రావు సూచించారు. శనివారం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి బాలికొన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

నెల్లిమర్ల : అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ నారాయణరావు, విద్యార్థులు

వాటిని నివారించాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ర్యాలీ చేశారన్నారు. మైనర్లకు వాహనాలిచ్చి పెద్దలు పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణ మౌతున్నారన్నారు. అనంతరం స్టేట్ బ్యాంకు జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలిసులు సతీష్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలు విచ్ఛన్నమవుతాయని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఈ మేరకు శనివారం ఉంగరాడమెట్ట వద్ద రోడ్డు భద్రత వారోత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. రోడ్డు భద్రత పాటించాలని సూచించారు. వీరితో పాటు ఎస్ఐ ఈ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి వావిలపల్లి జగన్మోహన్‌రావు, టంకాల ఉమా పాపినాయుడు, మండల విప్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి

శృంగవరపుకోట : వాహనాలు నడిపేవారు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాలని సిఐ సింహాద్రి నాయుడు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి సాయిబాబా టెంపుల్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు తారకేశ్వరరావు, లోవరాజు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ఉన్నత విద్యా శాఖ కమిషనర్ పోలా భాస్కర్ ప్రారంభించారు. అనంతరం జోన్-1 పరిధిలోని 6 జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ ఆధారిత హాజరు, ఆన్‌లైన్‌లో కళాశాల ఫీజుల చెల్లింపులు, కళాశాల నాక్ గుర్తింపు, సెమిస్టర్ విధానంలో ఇంటర్న్‌షిప్ అమలు, సిలబస్ కవరేజి, కళాశాల ఫలితాల విశ్లేషణ, నైపుణ్య ఆధారిత బోధనాంశాల అమలు, కళాశాల వెబ్‌సైట్ నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. అనంతరం మైక్రోసాఫ్ట్ ఆఫ్ స్కిల్లింగ్‌లో ఎంపికైన 43 మంది కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లను కమిషనర్ ప్రదానం చేశారు. తొలుత కళాశాల ప్రాంగణంలోని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. సమావేశంలో రాష్ట్ర అకాడమిక్ గైడెన్స్ అధికారి డాక్టర్ తులసి మస్తానమ్మ, డిగ్రీ విద్య ఆర్‌జెడి డాక్టర్ సిహెచ్ కృష్ణ, మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - గుర్ల

మండలంలోని భవిత కేంద్రం వద్ద శనివారం వికలాంగులకు ఉచిత ఉపకారణాలను ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రమీల మాట్లాడుతూ భవిత కేంద్రాలలో చదువుతున్న వారికి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకొంటుదని అన్నారు. అనంతరం భవిత కేంద్రంలో చదువుతున్న వికలాంగ విద్యార్థులకు బస్సు పాసులు, వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు గణాభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, వైస్ ఎంపిపి తిరుపతిరావు, విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, గ్రామ వైసిపి నాయకులు ప్రసాద్, సీతారాం, భవిత కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను చైతన్యం చేయాలి

ప్రజాశక్తి-శృంగవరపుకోట

యువత ముందుండి ఓటర్లను చైతన్యం చేయాలని ఎన్నికల డిటి లక్ష్మి కోరారు. డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.రమేష్ కుమార్ అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల స్థాయి పోటీలను శనివారం నిర్వహించారు. ఓటు నమోదు ఆవశ్యకత గురించి డిటి వివరించారు. కార్యక్రమంలో కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి.సంధ్యారాణి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థులు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దొర అరుణ్‌కుమార్, అమలాపురం హారిక రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ అండర్ -17 బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు వారు ప్రాతినిధ్యం వహిస్తారని పీడీ పి.శ్రీరాములు తెలిపారు. క్రీడాకారులను హెచ్‌ఎం బి.లక్ష్మి, రహీమ్ షేక్ లాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రేగిడి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తుందని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. శనివారం ఆర్. ఆముదాలవలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా ప్రతి కుటుంబానికి పథకాలు అందిస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారికి సచివాలయాల ద్వారా అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు చేయూత, ఆసరా పథకాలతో దేశంలోనే ఆదర్శమన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి చదివిన విద్యార్థులకు అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధార అప్పలనరసమ్మ, వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెం నాయుడు, వావిలపల్లి జగన్మోహన్‌రావు, నెల్లి పెంటంనాయుడు, కే. శ్రీనివాసరావు, కరణం శ్రీనివాసరావు, టంకాల ఉమా పాపి నాయుడు, ఎంపిడిఒ జి. కాశీ విశ్వనాధరావు, డిప్యూటీ తహశీల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి, ఎంఇఒ ఎం వరప్రసాదరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ శ్రీ చరణ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

సమస్యలపై కోలగట్ల ఆరా

విజయనగరం టౌన్ : నగరంలోని 14 వ డివిజన్‌లో 17వ నెంబరు సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వీధిలైట్లు లేవని కొందరు చెప్పగా వెంటనే అక్కడున్న సిబ్బందిని పిలిచి తక్షణమే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోలగట్ల ఆదేశించారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తూ పారదర్శక పాలన సాగిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బండారు ఆనందరావు, మారోజు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు ఇసరపు రామకృష్ణ, బొంగ భాను మూర్తి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని కొండవెలగాడ, టెక్కలి, చంద్రంపేట పలు గ్రామాల్లో టిడిపి 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శనివారం మండల టిడిపి అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపిస్తుంది తప్ప అభివృద్ధి చేయడం లేదన్నారు. కుంటి సాకులు చూపించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు నిలిపివేయడమే కాకుండా అధిక ధరలతో ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. గృహ నిర్మాణ బిల్లులో అధికార పార్టీ నేతలు చేతి వాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అధికార వైసిపి తీరుపై ప్రజలు విసిగిపోయారని తగినవిధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక అప్పల నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, బొంతు వెంకట రమణ, నల్లం శ్రీనివాసరావు, కాళ్ళ రాజ శేఖర్, కంది సత్య నారాయణ, టెక్కలి సర్పంచ్ నేతేటి స్వామి నాయుడు, గురాన అసిరి నాయుడు, కోటపాటి తిరుపతి రావు, దన్నాన రామ్మూర్తి పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న టిడిపి నాయకులు

సమన్వయంతో ముందుకెళ్లాలి

మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-రామభద్రపురం

సిఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. మండల కేంద్రంలోని టివిఆర్ కల్యాణ మండపంలో శనివారం వైసిపి మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ అన్ని రంగాల్లో పాలనా వ్యవస్థను పటిష్టం చేసి, పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జెడ్‌పిటిసి అప్పికొండ సరస్వతి, ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైసిపి బొబ్బిలి మండల అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎమ్మెల్యే తనయుడు శంబంగి శ్రీకాంత్, వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, చింతల సింహాచలం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేని సూపర్‌వైజర్‌ను తప్పించాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

అర్హత లేకుండా యాక్టింగ్ సూపర్ వైజర్ గా నియమించిన పట్టణ ప్రాజెక్ట్ మూడో సెక్టార్ సూపర్ వైజర్ ఎన్. కృష్ణవేణిని బాధ్యతలు నుంచి తప్పించాలని అంగన్వాడీ కార్యకర్తలు కోరుతున్నారు. పట్టణంలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలు విలేకరులతో మాట్లాడుతూ కృష్ణవేణికి వివాహం కానప్పటికీ వివాహం జరిగినట్లు చూపించి అంగన్వాడీ ఉద్యోగం పొందినట్లు చెప్పారు. గతంలో ఆమెపై అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పుడు అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం లేకుండానే సిడిపిఒ కృష్ణవేణిని యాక్టింగ్ సూపర్ వైజర్ గా నియమించారన్నారు. ఆమెపై ఆర్‌జెడికి, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని యాక్టింగ్ సూపర్ బాధ్యతలు నుంచి కష్ణవేణిను తప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటం చేస్తామని తెలిపారు.

నేరాలు ఘోరాలు

కొప్పెర్ల సర్పంచ్ పైడి వెంకటరమణ మృతి

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని కొప్పెర్ల సర్పంచ్ పైడి వెంకట రమణ (54) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆయన గత నెలలో కొప్పెర్లలో రహదారి దాటుతుండగా ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యంగా ఇంటికి చేరుకున్నారు. ఈ నెల 18వ తేదిన మరలా ఇన్‌ఫెక్షన్ రావడంతో విశాఖపట్నంలోని ప్రవేటు ఆసుపత్రిలో చేర్చారు. శనివారం చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన కొప్పెర్ల సర్పంచ్‌గా రెండు సార్లు ఎన్నికయ్యారు. రెండు దపాలు పూసపాటిరేగ పిఎసిఎస్ చైర్మన్‌గా పనిచేశారు. గ్రామ సర్పంచ్ మృత్యువాత పడ్డాడన్న సంగతి తెలుసుకున్న కుటుంబీకులుతోపాటు గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. ఆయన మృతదేహాన్ని ఆసుపత్రి నుండి ఆదివారం ఉదయం కొప్పెర్ల తీసుకురానున్నారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబీకులు తెలియజేసారు. ఆయనకు భార్యతో పాటు కుమారుడు ఉన్నారు. సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పి. సురేష్‌బాబు, మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు, ఎంపిపి మహంతి కల్యాణి, జెడ్పిటిసి మహంతి సీతాలక్ష్మి, ఎఎంసి చైర్మన్ పుప్పాల నళినితో పాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికార్లు, సచివాలయ ఉద్యోగులు సంతాపం తెలియజేశారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బాడంగి

మండలంలోని గొల్లాది గ్రామానికి చెందిన గండేటి శ్రీను (42) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటున్న శ్రీను కడుపునొప్పిని భరించలేక మద్యానికి బానిసయ్యాడు. దీంతో ఇటీవల మనస్తాపానికి గురై తన ఇంట్లో పురుగుల మందు తాగాడు. వెంటనే బాడంగి సిహెచ్‌సికి తరలించగా ప్రథమ చికిత్స చేసి, జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం శ్రీను మృతి చెందాడు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లి గండేటి సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సి రమేష్ కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలోని ఆకులడిపో వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్లి మోష (23) మృతిచెందాడు. ఎస్ఐ తారకేశ్వరరావు కథనం ప్రకారం.. మెంటాడ మండలం పిట్టాడ గ్రామానికి చెందిన గొర్లి మోష మోటార్ సైకిల్‌ను విశాఖ-అరకు రహదారిలో ఆకుల డిపో వద్ద శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఐచర్ వ్యాన్ ఢీకొంది. దీంతో యువకుడి తలకు బలమైన గాయమై అక్కడకక్కడే మరణించాడు. మోష భార్య గొర్లి నాగేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మోషకు కుమార్తె ఉంది.

అదుపు తప్పి ఆటో బోల్తా ; ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి-బొబ్బిలి

మండలంలోని గున్నతోటవలస సమీపంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. గున్నతోటవలస నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న ఆటో ఉర్దూ పాఠశాల సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న ఎ.శ్రీనివాస్, ఎ.పార్వతి, ఎ.సత్యవతి, జి.నాగమణి, ఈశ్వరమ్మ, ఎస్.భారతి గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A462/2019 in I.A.312/2019 in O.S 83/2003

Between:
PukkallaMadanbabu..Petitioner/plaintiff
And:
1.**Pukkalla Nallayya**(Died) & others
..Respondents/defendants

To,
R7.**Nakkinti Venkateswararao** son of Ramakrikshna Hindu,aged 40 years, P.No.6, pradeepnagar Vizianagaram.

R8.**Vegi Padmini sinha** w/o V.V.S.Sinha, aged 43 Years, residing at Industrial Estate, mayuri agencies Vizianagaram.

Please take notice that the above suit in **I.A462/2019 in I.A.312/2019 in O.S 83/2003** this matter stands posted on **24-01-2023** for your appearance before the court, therefore you are hereby directed to appear the Honourable Court on **24-01-2023 at 10-30 AM** either in person or through an advocate failing which the matter will be decided in your absence.

// By Order //

B. Murali Krishna
Advocate, Srikakulam
Cell: 7032834233